ఉపయోగించుకోండి. వర్తమానకాలాన్ని సద్వినియోగం చేసుకోవాలంటే మీరు భూతకాలానికి పూర్తిగా చచ్చిపోవాలి. డెడ్ టు ది పాస్ట్. అది ముఖ్యం. అప్పుడు మీకు దుఃఖం తగ్గిపోతుంది. మీ చైతన్యస్థాయి పెరుగుతుంది.

ఈ మధ్య ఒక భక్తుడు నన్ను ఒక ప్రశ్న అడిగాడు. "ఏమండీ రామకృష్ణపరమహంస గారిని చాలామంది అవతారపురుషుడికింద ఆరాధిస్తున్నారు, మీ భగవాన్‌ను జ్ఞాని అంటున్నారు, గురువు అంటున్నారుకాని అవతారపురుషుడికింద ఆరాధించటం లేదు ఏమిటి?" అని అడిగారు. మీరు అడిగిన ప్రశ్న న్యాయంగానే ఉంది. ఆయనను పూజించటానికి అసలు ఎవడికైనా ఆయన అందితే కదా! రామకృష్ణపరమహంసలాగ పూజలుచేసి, సాధనలు చేసి ఆయన జ్ఞానాన్ని పొందలేదు. బ్రహ్మం అనే శబ్దం ఉందని కూడా ఆయనకు తెలియకుండా బ్రహ్మానుభవం కలిగింది. భగవంతుడి గురించి తెలుసుకోవాలి అని ఆయన అనుకోలేదు. చైతన్యం దగ్గరకు ఆయన వెళ్ళటంకాదు, చైతన్యమే వచ్చి ఆయనను చుట్టేసింది. అప్పుడు దేహబుద్ధి నశించింది, ఆత్మబుద్ధి కలిగింది. ఇదంతా కొన్ని క్షణాలలో జరిగిపోయింది. వాడు మహాజ్ఞాని. రామకృష్ణపరమహంస అవతారపురుషుడికింద అందుతున్నాడు అని మీరే చెపుతున్నారు కదా! అందుచేత ఆయనను పూజించుకోండి. భగవాన్ అందనప్పుడు మీరు ఏమి చేస్తారు. మా భగవాన్ మీకు అందడు, మాకు అందడు. ఎందుచేతనంటే చైతన్యమే వచ్చి ఆయనను చుట్టేసినప్పుడు ఎవరికి అందుతాడు? అవతారపురుషుడికి ధర్మాన్ని రక్షించే పని ఉంటుంది, ఆయనకు డ్యూటీ ఉంటుంది. మహాజ్ఞానికి, అసలు ప్రపంచమే లేనివాడికి డ్యూటీ ఏమిటి? పెద్దవాళ్ళు అందరూ ఏవో సాధనలు చేసి ఇటునుంచి అటు వచ్చారు. భగవాన్ విషయంలో అవి ఏమీ లేదు, చైతన్యమే వచ్చి ఆయనను వరించింది, అంతా అటు నుండే వచ్చింది. అందుచేత ఆయన మనకు అందటంలేదు. ఆయన మీకు అందనప్పుడు మీరు ఏమి చేయగలరు? ఏదో రొబ్బను పట్టుకొని వేలాడాలి కదా! అందుచేత అందే రొబ్బను పట్టుకొని వేలాడండి. మా భగవాన్ మీకు అందనప్పుడు, మీకు రామకృష్ణుడు అందుతూ ఉంటే ఆయనను పూజించుకోండి, ఆయనను ఆరాధించండి. రామకృష్ణుడు అంటే నాకూ ఇష్టమే ఎందుచేతనంటే ఆయనలో కపటం లేదు.



ఓం నమో భగవతే శ్రీ రమణాయ



# రమణ భాస్కర



వ్యవస్థాపక సంపాదకులు : బి.వి.ఎల్.ఎన్.రాజు

సంపుటి : 19 | సంచిక : 05 | జనవరి 2014

రమణ భాస్కర
ఆధ్యాత్మిక మాస పత్రిక

పేజీలు : 12

గౌరవ సంపాదకులు
శ్రీమతి P.H.V. సత్యవతి (హైమ)

చందా
సంవత్సర చందా:రు॥ 150/-
విడి ప్రతి : రు॥ 15/-

చిరునామా
రమణ భాస్కర
శ్రీ రమణ క్షేత్రం,
జిన్నూరు - 534 265
ప॥గో॥ జిల్లా, ఆం॥ప్ర॥

పబ్లిషర్
సద్గురు శ్రీ నాన్నగారు
శ్రీ రమణ క్షేత్రం
జిన్నూరు - 534 265
☎ 08814 - 224747
9247104551

ఈ సంచికలో....

జిన్నూరు
19-12-2013

ప్రింటర్
శ్రీ భవాని ఆఫ్‌సెట్ ప్రింటర్స్
(దుడే శ్రీను) ఎస్.వి.ఆర్. కాంప్లెక్స్,
పాలకొల్లు, 9848716747

## (సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు, జిన్నూరు - 19-12-2013)

ప్రియమైన ఆత్మబంధువుల్లారా,

ఈ రోజు రమణస్వామి 134వ జయంతి. ఉప్పులేని పప్పు ఎలా ఉంటుందో మహాత్ములు లేని సమాజం అలా ఉంటుంది అని చెపుతారు. సభ్యత, సంస్కృతి, నాగరికత, జ్ఞానము ఇవే సమాజానికి అందం తీసుకొనివచ్చేవి. అన్ని అరిష్టాలకు, అన్ని రోగాలకు శరీరమే కారణం. మనకు శరీరం అంటే చాలా ఇష్టం., మనకు శరీరం ఎంత యిష్టంగా కనబడినా బహుశా అంత చెడ్డది ఉండదేమో అని కొంతమంది చెపుతారు. ఒకవేళ మనకు దేహం ఉన్నా నాకు ఒక దేహం ఉంది అని అనుకోము. నా దేహం నా దేహం అంటాము. అది దేహబుద్ధికి, మోహానికి కారణం అవుతుంది. ఈ మధ్యన ఒక ముసలాయన పెద్దగడ్డంతో మా యింటికి వచ్చారు. యింత గడ్డాన్ని మీరు ఎలా భరిస్తున్నారు అని అడిగాను. ఎవరికీ నా మీద ఆకర్షణ కలగకుండా ఉండటానికి భరిస్తున్నాను అని చెప్పారు. కళ్యాణగుణాల గురించి పరమాత్మ చెప్పారు. రూపసౌందర్యం కాదు, గుణసౌందర్యం ముఖ్యం. గుణసౌందర్యం లేకుండా నీకు అమృతానుభవం కలుగదు. చావులేని సత్యవస్తువు నీ హృదయంలో ఉన్నప్పటికీ నీకు గుణసౌందర్యం లేకపోతే అది నీకు అనుభవైకవేద్యం కాదు.

మనోదేహములకు అతీతంగా ఒక సద్వస్తువు నీ హృదయంలో

ఉంది. అది నీ యింద్రియాలకు అందటంలేదు, నీ బుద్ధికి తెలియటంలేదు కాబట్టి అది లేదు అని నువ్వు అనుకొంటున్నావు. అది నిజంగా లేకపోతే వశిష్టుడికి అందదు, జనకుడికి అందదు. అది ఉంది కాబట్టి వారికి అనుభవంలోనికి వచ్చింది. మనం ఈ భూమిమీదకు ఎందుకు వచ్చాము, మన జీవితలక్ష్యం ఏమిటి? పూర్వజన్మలనుండి వచ్చిన సంస్కారములను, అలవాట్లను తగ్గించుకొని పరమాత్మలో ఐక్యమవ్వటం కోసం నువ్వు ఈ భూమి మీదకు వచ్చావు అని పరమాత్మ చెపుతున్నాడు. దేహంకంటే, యింద్రియాలకంటే, మనస్సు కంటే అతి దగ్గరగా సత్యవస్తువు మన హృదయంలోనే ఉంది. దాని స్వరూపం సుఖం, దాని స్వరూపం శాంతి, దాని స్వరూపం ఆనందం. అంతకు మించిన సుఖం లేదు. ఇప్పుడు మనం అనుభవించే సుఖాలకు అన్నింటికి ముగింపు ఉందికాని ఆత్మసుఖానికి ముగింపులేదు. ఏ సుఖాన్ని పొందిన తరువాత దానితో సమానమైన సుఖం లేదని నీకు తెలుస్తుందో, ఏ సుఖం నీకు అనుభవంలోనికి వచ్చాక మరల శరీరాలు ధరించవలసిన అవసరం నీకు లేదో అట్టి సుఖంలోనికి నీ కళ్ళు తెరువబడాలి, అక్కడికి నువ్వు మేల్కోవాలి. అక్కడికి నువ్వు చేరుకోకుండా నీ సంస్కారములు, అలవాట్లు నీకు అడ్డువస్తున్నాయి. భగవాన్ ఎవరికైనా ఏదైనా చెప్పినప్పుడు వారికి అర్థం కాకపోతే నీకు ఏమీ రాదు, నువ్వు మొద్దబ్బాయివి అని ఎప్పుడూ అనలేదు. మనం ఏమి చేస్తాము, వారి అలవాట్ల యొక్క వేగం అలా ఉంది అనేవారు. అలవాట్ల యొక్క వేగం ఎక్కువగా ఉన్నప్పుడు నేను ఏదయినా మాట చెప్పినా అవి హృదయం లోనికి వెళ్లనివ్వవు, అలవాట్లు అడ్డువస్తాయి.

ప్రతీవాడు బుద్ధిమంతుడిలా ఉండాలనుకొంటాడు. కాని అలవాట్ల వలన, సంస్కారాల వలన, అవసరాల వలన కొన్ని తప్పులు చేస్తాడు. దొంగతనం చేయకూడదు అని తెలుసు కాని అలవాట్లవలన, అవసరం కోసం కొంతమంది దొంగతనం చేస్తారు. ఈ అలవాట్లు ఎక్కడినుండి వస్తున్నాయి అంటే మనం చేసే స్నేహాలవలన, చదివే పుస్తకాల వలన, మనం పుట్టి పెరిగిన వాతావరణాన్ని బట్టి ఇలా రకరకాల కారణాలు ఉంటాయి. గతజన్మలనుండి వచ్చిన అలవాట్లు అన్నీ మనస్సులో ఉంటాయి. స్వీట్లుమీద ఈగలు వాలినట్లు ఈ అలవాట్ల మీద తలంపులు వాలతాయి, అప్పుడు అలవాటుకు బలం పెరిగిపోతుంది, దానిని మరల రిపీట్ చేయమంటుంది. శాస్త్రంలో ఏమని చెప్పాడు అంటే అగ్నిలో నెయ్యిపోస్తూ అగ్నిని





మీరు అనుకొంటే అది పిచ్చితనం, అందరూ సంతోషించరు.

మీకు సాధన బాగా జరిగే ప్రదేశాలలో కొంతకాలం గడుపుతూ ఉండండి. సంవత్సరానికి ఒక నెల ఇల్లు విడిచి కాశీయో, అరుణాచలమో, రామేశ్వరమో ఎక్కడో ఒకచోట ఉంటే మీకు ఇంటిమీద ఉన్న మమకారం తెలుస్తూ ఉంటుంది. సామాన్యజనంతో ఎక్కువ సంబంధం పెట్టుకోవటం మంచిదికాదు. మీరు ఏమైనా రాజకీయనాయకులా ఎక్కువగా జనంతో కలిసి ఉండటానికి? మీరు సాధుకులు కదా! మీరు సమాజంతోటి తగుమాత్రంగా ఉండాలికాని అతిగా ఉండకూడదు. ఎందుచేతనంటే అతిగా ఉండటం వలన వారి వైబ్రేషన్స్ మన మీద పనిచేస్తాయి. అందుచేత మీరు ఎక్కువగా జనంతో కలవవద్దు. కొంత ఏకాంతవాసంగా ఉండండి. కీప్ ద బెస్ట్ ఆఫ్ కంపెనీ. మనుషులలో క్వాలిటీ ఉన్న వారితో స్నేహం చెయ్యి. బట్టలషాపుకు వెళితే క్వాలిటీ చూసుకొంటాం కదా! బజారులో కూరగాయలు కొన్నప్పుడు ఏరుకొంటాం కదా! అలాగే సమాజంలో మంచి మనుషులను ఏరుకో. క్వాలిటీ చూసుకోండి. కీప్ ద బెస్ట్ ఆఫ్ కంపెనీ అది బుద్ధుడి సందేశం. కంపెనీ మంచిది కాకపోతే రాబోయే జన్మలు పెరిగిపోయే సంస్కారాలు పడవచ్చు. మంచి వైబ్రేషన్స్ వచ్చే ప్రదేశాలలో నివశించటం, మంచి స్నేహాలు చేయటం, మనస్సును అంతర్ముఖ పరిచే పుస్తకాలు చదవటం సాధకులుగా ఇవి అన్నీ మనం అలవర్చుకోవాలి. ఏదైనా గ్రంథం చదివితే దీనివలన మనం ఏమి నేర్చుకొన్నాము అనేది చూసుకోవాలి. అక్కడ మెస్సేజ్ ఉండాలి. మెస్సేజ్ లేకపోతే అనవసరం.

డబ్బుపోతే సంపాదించుకోగలము, బంగారం పోతే సంపాదించుకోగలము కాని కాలంపోతే పోయిన కాలం మనకు తిరిగి రాదు. 60 సంవత్సరాలు వయస్సు వచ్చిన వాడికి మరల 30 సంవత్సరాల వయస్సు రమ్మంటే రాదు. అందుచేత వర్తమానకాలాన్ని సద్వినియోగం చేసుకోండి. భూతకాలానికి నూటికి నూరుపాళ్ళు చచ్చిపో, జరిగిపోయిన గొడవలకి నువ్వు పూర్తిగా చచ్చిపోతే చేతిలో ఉన్న వర్తమానకాలాన్ని బాగా ఉపయోగించుకోగలవు. జరిగిపోయిన సంఘటనలను అస్తమానం తలచుకొంటే వర్తమానకాలాన్ని వదిలేస్తావు, అప్పుడు అన్ని విధాల చెడిపోతావు. రేపు ఎలా ఉంటుందో చెప్పలేము. ఈ రోజును మీరు జాగ్రత్తగా

అంతేగాని అస్తమానూ వారి గొడవలో ఉండవద్దు. వారిపట్ల ఆసక్తి పెట్టుకోవద్దు.

దుఃఖానికి కారణం కర్తృత్వం. దేహబుద్ధి ఉన్నవాడికి కర్తృత్వం ఉంటుంది. కర్తృత్వం ఉన్నవాడికి దుఃఖం వచ్చి తీరుతుంది, మనం ఆపుదామన్నా ఆగదు. పరమాచార్యులవారు ఏమని చెప్పారు అంటే మీకు కర్తృత్వాన్ని డైరెక్టుగా తగ్గించుకునే శక్తి లేకపోతే ఆసక్తి తగ్గించుకోండి. ఆసక్తి తగ్గించుకొంటే కర్తృత్వానికి బలం తగ్గిపోతుంది. ఆసక్తి తగ్గించుకుంటే కర్తృత్వం దానంతట అదే నెమ్మదిగా తగ్గిపోతుంది. కుటుంబసభ్యులపట్ల మీ డ్యూటీ ఏదో మీరు చేయవచ్చు అంతేగాని వారినే అస్తమానూ మీ నెత్తిమీద మోయవద్దు. చేతులు పని మీద ఉండాలి, మనస్సు భగవంతుడి పాదాల దగ్గర ఉండాలి. పరమాచార్యులవారు చెప్పిన రహస్యం ఏమిటి అంటే కర్తృత్వాన్ని జయించటం కష్టం. శరీరానికి అన్నం పెట్టకపోతే ఎలా చనిపోతుందో అలాగే కర్తృత్వానికి ఆసక్తిని సప్లయిచేయకుండా ఉంటే దానంతట అదే చనిపోతుంది. మీ ఇంట్లో ఎవరికైనా జబ్బు చేసింది అనుకోండి, వారిని హాస్పటల్‌కు తీసుకొని వెళ్ళండి, మందులు ఇప్పించండి అంటే మీ డ్యూటీ చెయ్యండి. అంతేగాని ఆ జబ్బు ఏదో మీకే వచ్చేసినట్లు ఏడుస్తూ కూర్చోవద్దు. అలా నువ్వు అస్తమానూ ఏడుస్తూ కూర్చొంటే మమకారం పెరిగిపోతుంది. వారిని చూడవద్దు అని చెప్పటం లేదు. వాడికి వచ్చిన రోగం మీకే వచ్చేసినట్లు అంత సీరియస్‌గా బాధపడవద్దు. దానివలన మమకారం పెరుగుతుంది. మీరు క్వయిట్‌గా ఉండండి, కూల్‌గా ఉండండి, కామ్‌గా మీ డ్యూటీ చేయండి.

మీ శరీరం ఎక్కడ ఉందో మనస్సు కూడా అక్కడ ఉండాలి. దేహప్రారబ్ధాన్ని బట్టి ఒకోసారి మీకు మంచిసంఘటనలు జరుగుతాయి, ఒకోసారి చెడ్డసంఘటనలు జరుగుతాయి. ఒకోసారి అనుకూలమైన పరిస్థితులు వస్తాయి ఒకోసారి ప్రతికూలమైన పరిస్థితులు వస్తాయి, ఒకోసారి లాభం వస్తుంది, ఒకోసారి నష్టం వస్తుంది, మిమ్మల్ని పొగిడేవారు ఉంటారు, తిట్టేవారు ఉంటారు. అందుచేత మీ దేహాన్ని ప్రారబ్ధానికి వదిలేసి మీ పని ఏదో మీరు చేసుకోండి. మీ మనస్సు కనుక అంతర్ముఖమైతే మీ దేహం మీద ఎంత చెడ్డప్రారబ్ధం ఉన్నా అది మిమ్మల్ని ఏమీ చేయలేదు, అది మిమ్మల్ని ముట్టుకోదు. మనస్సు అంతర్ముఖమవ్వటానికి ఈశ్వరుని దయ ఉండాలి. నేను మంచి పని చేస్తున్నాను అందుచేత అందరూ సంతోషించాలి అని





ఆర్వగలిగిన వాడు ఇంతవరకు ఎవడయినా ఉన్నాడా? అలాగే కామసుఖాన్ని అనుభవిస్తూ కామాన్ని జయించినవాడు ఎవడయినా ఉన్నాడా? యింద్రియభోగాలను అనుభవిస్తూ యింద్రియాలను జయించినవాడు ఈ లోకంలోగాని, పరలోకంలోగాని ఎవడైనా ఉన్నాడా? ఎవడూ లేడు. అందుచేత ఈ అలవాట్లు బలహీనపడాలి. తలంపు వెళ్ళి ఏ అలవాటు మీద పడుతోందో ఆ అలవాటును రిపీట్ చేయకూడదు. అలవాటును రిపీట్ చేస్తే దాని బలం పెరిగిపోతుంది. నేను ఈ పొరపాటు చేసాను అని ఎవరయినా వెళ్ళి బుద్ధుడి దగ్గర చెపితే పొరపాటు చేయటం అయిపోయింది కదా, తిరిగి దానిని రిపీట్ చెయ్యకు. రిపీట్ చెయ్యకుండా ఉంటే అది చల్లారిపోతుంది. మనం నీరుపోసి పొయ్యిని ఆర్పనక్కరలేదు. కొత్తపుల్లలు పెట్టకుండా ఉంటే పాతపుల్లలు కాలిపోయి ఆరిపోతాయి, మనం పైన నీళ్ళు పొయ్యనక్కరలేదు. అది మనం నేర్చుకోవాలి. లేని అలవాట్లు ఏవో లేవు, ఉన్న అలవాట్లు ఏవో ఉన్నాయి. వాటిని మీరు రిపీట్ చెయ్యకుండా ఉంటే వాటంతట అవే ఆరిపోతాయి.

జీవితలక్ష్యం ఏమిటి అంటే పరమాత్మలో ఐక్యంకావటం. హృదయంలో పరమాత్మ ఉన్నప్పటికీ దాని తాలూకు అనుభవం పొందకుండా ఏ అలవాట్లు, ఏ సంస్కారాలు అడ్డు వస్తున్నాయో అవి మీకు తెలుస్తూ ఉంటుంది. అవి దారి ఇస్తే కాని మీరు పరమాత్మలో ఐక్యం కాలేరు. ఆ అలవాట్లు వేరుతో సహా నశిస్తే కాని ఉన్నవస్తువు ఉన్నట్లుగా మీకు గోచరించదు. ఉన్నవస్తువు ఉన్నట్లుగా మీకు గోచరిస్తే అదే మీ కడసారిజన్మ. చావుపుట్టుకలతో సంబంధం లేని సద్వస్తువు, అంతటా వ్యాపించి ఉన్న సద్వస్తువు ఎప్పుడైతే నీకు అనుభవంలోనికి వచ్చిందో అప్పుడు జననమరణచక్రంలోనుండి బయటకు వస్తావు. ఈ చక్రంలోనే ఉంటాము, యిందులో నుండి బయటకు రాము అని మీరు భీష్మించుకొని కూర్చొంటే మీకు శరీరాలు రావటం ఆగవు. ఒక ఉపనిషత్‌లో ఏమని చెప్పాడు అంటే మీరు అప్పడే చనిపోవద్దు, వందేళ్ళు బతకండి. మంచంకోసం, కంచంకోసం కాదు. మీరు ఆరోగ్యంగా సుఖంగా బతుకుతూ, మీ పనులేవో మీరు చేసుకొంటూ, మీ హృదయంలో అంతర్యామిగా ఉన్న ఈశ్వరుడిని అనుభవైకవేద్యం చేసుకోవటానికి వందేళ్ళు బతకండి అని చెప్పారు.

చాలామందికి ఆత్మస్తుతి అలవాటు, వారిని వారు పొగుడుకొంటూ ఉంటారు. అది

చాలా పొరపాటు. అటువంటి అలవాటు ఉంటే హృదయంలో ఉన్న వస్తువు నీకు గోచరించదు. మిమ్మల్ని మీరు స్తోత్రం చేసుకొంటూ ఉంటే మీకు దేహాభిమానం పెరిగిపోతుంది, ఇంక మీరు జననమరణచక్రంలో తిరుగుతూ శవాలను మోస్తూ ఉండవలసిందే. కొంతమంది వారిని వారు పొగుడుకోరు, ఎదుటి వారు పొగిడితే మటుకు వారికి ఏనుగుమీద కూర్చొన్నట్లు ఉంటుంది. ఎదుటివారు పొగిడినప్పడు మీరు సంతోషిస్తూ ఉన్నా ఇంక మీ పని ఆఖరు, మీరు శవాలను మోయటం తప్పదు. అందుచేత నిన్ను నువ్వు స్తోత్రం చేసుకోవద్దు. బయట వారు ఎవరయినా స్తోత్రం చేసినా అది నీ లోపలకు తీసుకోవద్దు. అది విషంతో సమానము. నీకు ఇష్టంఉన్నా, ఇష్టంలేకపోయినా పరమాత్మలో ఐక్యం అవ్వటం కోసం ఈ క్రమశిక్షణకు నువ్వు అలవాటుపడాలి. కొంతమంది ఎంతసేపు ఎదుటివారిలో ఉన్న బలహీనతల గురించి మాట్లాడతారు, వారిలో ఉన్న బలహీనతల గురించి చూసుకోరు. నీ కళ్లలో ఉన్న దుంగల్ని చూసుకోవటం మానేసి, ఎదుటివారి కళ్లలో ఉన్న నలుసుల్ని చూస్తావా అన్నాడు ఏసు. నీవు బుద్ధిమంతుడివా? నీకు స్వర్గరాజ్యమా? అంటే నీలో ఉన్న దుంగల్లాంటి దోషాలు నీకు కనబడటం లేదు, ఎదుటి వాళ్లలో ఉన్న చిన్నచిన్న దోషాలను చూస్తున్నావు. ఇంక నీకు స్వర్గరాజ్యం ఎలా దొరుకుతుంది అంటున్నాడు ఏసుక్రీస్తు.

నీ మనస్సు ఎటువెళ్లమంటే అటు వెళ్లిపోవద్దు, నీ మనస్సు ఎలా గంతులు వెయ్యమంటే అలా గంతులు వెయ్యకు. నేను చెప్పినట్లు చెయ్యి నీకు జ్ఞానం కలుగుతుంది అని పరమాత్మ చెపుతున్నాడు. నేను చెప్పేది వినటం మానేసి నీ మనస్సు ఎలా చెపితే అలా వెళ్లిపోతే నీకు జ్ఞానం ఎలా కలుగుతుంది. పట్టాలమీద రైలు వెళుతోంది కాబట్టి సరే, పట్టాలు తప్పితే రైలు పరిస్థితి ఏమిటి? అలాగే నీ మనస్సుకి కొన్ని నియమాలు ఉండాలికదా. భగవంతుడు చెప్పినమాట మీద నీకు నమ్మకం ఉండాలి కదా. నీ మనస్సు ఎక్కడికి వెళ్లమంటే అక్కడకు వెళ్లిపోతానంటున్నావు. నీ మనస్సు మీద, యింద్రియాల మీద ఉన్న నమ్మకం కూడా నా వాక్యం మీద నీకులేదు. కపటం లేకుండా ఉండండి, గర్వంలేకుండా ఉండండి. మీకు డబ్బు ఉందని లక్షలు ఖర్చుపెట్టి యజ్ఞాలు, యాగాలు చేస్తే లోపల ఉన్న కపటం పోతుందా? అజ్ఞానం పోతుందా? ఏ గుణాలు అయితే మిమ్మల్ని దేహానికి బంధిస్తున్నాయో ఆ గుణాలు బయట ప్రక్రియలవలన పోతాయా? చైనాలో ఒక సామెత ఉంది. దగ్గరగా ఉన్న నిప్పను





చనిపోయిన తరువాత ఎక్కడికి వెళతాము అని చాలామంది అడుగుతూ ఉంటారు. నిద్రలో ఎక్కడికి పోతున్నావో నీకు తెలియదు, చనిపోయినతరువాత ఎక్కడికి వెళతాము అని అడుగుతావు ఏమిటి? జాగ్రదవస్థను మీరు శ్రద్ధగా ఉపయోగించుకోవాలి. దేహానికి, ఆత్మకు యిసుమంతయు సంబంధం లేదు. కానీ దేహమే ఆత్మ, దేహమే సర్వస్వం, దేహమే నేను అనుకొంటాము. ఆ బుద్ధే అహంకారం. మనం కానిదానిని మనం అనుకొంటున్నాము. నువ్వు ఏదయితే కాదో ఆ కానివిషయం కానట్లుగా మీకు తెలిసేవరకూ నువ్వు ఏదైతే అవునో ఆ వస్తువు నీకు ఎరుకలోనికిరాదు. ఉన్నదేదో ఉంది, లేనిదేదో లేదు, ఉన్నదానికి లేకపోవటం అంటూ లేదు, లేనిదానికి ఉండటం అంటూ లేదు. యిది నిశ్చయం అని గీతలో పరమాత్మ చెప్పాడు. యిది ఫైనల్‌వర్డ్. ఇది మీకు అనుభవం లోనికి వస్తే అది మీకడసారి జన్మ. ఒక కుమ్మరి వాళ్ల యింటివద్ద భోజనం చేస్తాడు బుద్ధుడు. యిదే నా చివరి భోజనం, యిదే నా చివరి శరీరం. ఇంక నాకు శరీరాలు రావు. లోపల కిరసనాయిల్ అయిపోయింది. అంటే పునర్జన్మలను తీసుకొని వచ్చే హేతువులు అక్కడ ఏమీ లేవు. సుజాత యిచ్చిన పాయసంతో శరీరం నిలబడింది. ఈ కుమ్మరివాడు పెట్టిన భోజనంతో శరీరం పోతోంది. అలా జరగవలసి ఉంది, జరుగుతోంది, ఆ కుమ్మరిని ఎవరూ ఏమీ అనవద్దు అని చెప్పాడు.

మీరు పొగరుబోతుతనం తగ్గించుకోండి. మీకు ధనం ఉన్నా, విద్య ఉన్నా, గౌరవం ఉన్నా ఏమున్నా అణిగిఉండండి అంతేగాని ఎగిరిఎగిరిపడవద్దు. మీకు అన్నీ ఉన్నా అణిగి ఉండటం నేర్చుకోవాలి. అన్నీ ఉన్నా మీరు అణిగిఉంటే భగవంతుని దయకు పాత్రులవుతారు. మీకు ఇష్టంలేని సంఘటనలు జరిగినప్పడు దుఃఖం వస్తుంది. ఎవరికైనా ఎక్కువగా దుఃఖం ఉంటే, దుఃఖాన్ని భరించటం కష్టమే, ఇంత దుఃఖాన్ని మీరు ఎలా భరిస్తున్నారు అనేవారు భగవాన్. అందుచేత దుఃఖం వచ్చినప్పడు భరించటం ఎంత కష్టమో అది కూడా చూసుకోండి. ఈ పుట్టుక, ముసలితనం, చావు, దేహానికి వచ్చే అరిష్టాలు వీటి అన్నింటిలో ఉన్న దోషాలను కూడా మీరు దర్శించండి. శరీరం వచ్చింది అంటే చనిపోతుంది, మీకు అన్ని సుఖాలు ఉన్నా కూడా అది ఏదో రోజున చనిపోతుంది. చుట్టాల పట్ల, స్నేహితుల పట్ల, పిల్లల పట్ల ఎక్కువ ఆసక్తి పెట్టుకోవద్దు. ఇంట్లో పిల్లల్ని జాగ్రత్తగా పెంచుకోండి. వారిపట్ల మీ డ్యూటీ ఏదో చేయండి

దగ్గరకొచ్చాడు కత్తిపైకి ఎత్తలేకపోయాడు. అంటే ఇమ్మీడియట్లీ హి బికేమ్ నార్మల్. అంటే అంత క్రూరత్వం ఉన్న మనిషి వెంటనే నిర్మలంగా మారిపోయాడు.

స్థైర్యం అంటే మీరు ఒక మార్గాన్ని ఎంచుకొన్నారు అనుకోండి, ఆ మార్గంలో ప్రయాణం చేసేటప్పుడు ఎంతమంది మిమ్మల్ని విమర్శించినా ఆ మార్గాన్ని విడిచిపెట్టకుండా ఉండాలి. దానినే స్థైర్యం అని గీతలో చెప్పాడు. నా మార్గం మీకు నచ్చకపోతే నన్ను విడిచిపెట్టి వెళ్ళిపోండి, నేను మాత్రం ఆ మార్గంలోనే ఉంటాను అనేవారు గాంధీగారు. సన్మార్గంలో ప్రయాణం చేసేటప్పుడు మీకు అనేక ఆటంకాలు వస్తూఉంటాయి. అప్పుడు నియమాలు విడిచిపెట్టకుండా ధైర్యంగా నడవాలి. మేడలో ఉన్నవారికంటే తాటాకు ఇంట్లో ఉన్నవారు కొంతమంది సుఖంగా ఉంటారు. నీ మైండ్ కంట్రోలునుబట్టి నువ్వు సుఖపడతావు కాని ఒక పెద్ద మేడ కట్టుకొని అందులో ఉన్నంతమాత్రంచేత నువ్వు సుఖంగా ఉన్నావని చెప్పలేము. ఎదుటివారికి సుఖంగా ఉన్నట్లు కనిపించటం వేరు, నువ్వు సుఖంగా ఉండటం వేరు. నిన్ను నువ్వు కంట్రోలు చేసుకొంటే ఇతరులను కంట్రోలు చేయగలవు. నిన్ను నువ్వు కంట్రోల్ చేసుకోలేనప్పుడు ఇతరులను నువ్వు ఏమీ కంట్రోలు చెయ్యలేవు. ఒకో యింద్రియానికి ఒకో ప్లెజర్ ఉంటుంది. యింద్రియభోగముల పట్ల వైరాగ్యం ఉండాలి. వాటివలన పరిణామంలో దుఃఖం వస్తుంది. కుండకు ఒక్క చిల్లు ఉంటే మొత్తం ఉన్న నీరంతా బయటకు పోతుంది. అన్ని యింద్రియాల తాలూక బలహీనతలు అక్కరలేదు, నీకు ఒక్క యింద్రియం తాలూక బలహీనత ఉంటే చాలు నువ్వు పాడైపోతావు. వందఎకరాలు పోవటానికి ఒక్క పేకాట చాలు, బాహ్యంగా ఆస్తులు పోవటమేకాదు నీ మనస్సు పూర్తిగా కుళ్ళిపోతుంది, మరణానంతరం పాడులోకాలు నీకోసం కనిపెట్టుకొని ఉంటాయి. నువ్వు ఒక్క యింద్రియాన్ని స్వాధీనం చేసుకోవాలన్నా గురువు యొక్క దయ లేకుండా అది సాధ్యంకాదు.

మీకు ఒక దేహం ఉండవచ్చు కాని నేను దేహాన్ని అనుకోకూడదు. మీ దేహం అందంగా ఉంటే ఉండనివ్వండి. నేను అందంగా ఉన్నాను, నేను అందంగా ఉన్నాను అనుకోవద్దు. ఆ నేనును తీసి ఒక ప్రక్కన పెట్టండి. ఈ మనస్సు నేను, దేహం నేను అనుకొంటున్నావు. దేహమే నువ్వు అయితే మరి గాఢనిద్రలో ఎక్కడికి పోతున్నావు. మేము





దూరంగా ఉన్న నీళ్ళు చల్లారుస్తాయా? అలాగే నీ లోపల ఉన్న అజ్ఞానం బయట ప్రక్రియల వలన పోతుందా? అందుచేత మీకు అమృతానుభవం కలగాలి అంటే కపటం రాకుండా చూసుకోండి, గర్వం రాకుండా చూసుకోండి. మాటలోగాని, చేతలోగాని యితరులను పీడించవద్దు. యితరుల పట్ల మన డ్యూటీ మనం చెయ్యాలి, వారికి మంచి చెప్పవచ్చు అంతేగాని ఎవరినీ పీడించవద్దు. నువ్వు పనిచేయటానికే పనికివస్తావు. ఫలితం భగవంతుడి చేతిలో ఉంది. ఫలితం నీకు అనుకూలంగా వస్తే పొంగిపోకు, ప్రతికూలంగా వస్తే కుంగిపోవద్దు. జీవితంలో మీకు ఎంత చెడ్డ సంఘటన ఎదురయినా, ఏమిటి ఇలా జరుగుతోంది అని అనుకోవద్దు, భవిష్యత్తులో అది మంచికి దారి తీయవచ్చు , అది తెలియక మీరు కంగారుపడతారు. అలా కంగారుపడవలసిన పనిలేదు. మీరు అందరూ తెగిపోయిన గాలిపటాల్లా లేరు. మీ అందరి హృదయాలలో ఈశ్వరుడు అంతర్యామిగా ఉండి, ప్రారబ్ధాన్ని అనుసరించి ఆ దేహాలను ఆడిస్తున్నాడు.

యాజ్ఞవల్కుడు అంటాడు ఓ మైత్రేయీ నువ్వంటే నాకు బాగా ఇష్టమే. నీకోసం నువ్వు అంటే నాకు ఇష్టంకాదు. నీ మీద నాకు కోరిక ఉంది కాబట్టి నా కోసం నువ్వంటే నాకు యిష్టం. నేనంటే నాకు యిష్టం కాబట్టి నువ్వు అంటే కూడా అందుకే నాకు యిష్టం. మీరంటే మీకుయిష్టంలేని వారు ఎవరయినా ఉన్నారా? ఎవరూ లేరు. మీ అందరికీ మీరంటే మీకు యిష్టం. సుఖం అనేది మీ లోపలే ఉంది, మీ స్వరూపమే సుఖం. మీకు సుఖం అంటే యిష్టం కాబట్టి మీరంటే మీకు ఇష్టం. బయట వస్తువులు మీద ఇష్టంలేనివారు ఉన్నారు కాని నేనంటే నాకు యిష్టంలేదని చెప్పేవాడు ఎవడూ లేడు. ఎందుచేతనంటే వాడి స్వరూపమే సుఖం, వాడి స్వరూపమే శాంతి. ఆత్మసుఖం పొందటానికి మీ శరీరాలు చనిపోయేవరకూ ఆగనక్కరలేదు, ఇప్పుడే ఇక్కడే పొందవచ్చు. మీలోపల ఉన్న రాగద్వేషముల యొక్క వేగం తగ్గితే, మీ లోపల ఉన్న కోరిక, కోపముల యొక్క వేగం తగ్గితే, సబ్జక్టు మీకు సరిగా అవగాహన అయితే ఈ శరీరాలు భూమిమీద తిరుగుతున్నప్పుడే అలౌకిక సుఖంతో భగవంతుడు మిమ్మల్ని అనుగ్రహిస్తాడు. వెటకారం మాటలు మాట్లాడకూడదు. మీరు ఇక్కడ నుండి మద్రాసు వెళ్ళారు అనుకోండి. మీ స్నేహితులో, బంధువులో స్టేషన్‌కు వచ్చి మిమ్మల్ని రిసీవ్ చేసుకొంటారు. ఇప్పుడు

మీరు మంచిపనులు చేస్తే, మంచిమాటలు మాట్లాడితే మీ శరీరం మరణించాక మీరు పరలోకంలోనికి వెళ్ళినప్పుడు మీరు చెప్పినమంచిమాటలు, మీరు చేసిన మంచిపనులు మీకు ఎదురు వచ్చి స్వాగతం పలుకుతాయి. మీ ఇంటికి వచ్చినవారికి కాఫీ ఇచ్చేశక్తి మీకు లేకపోతే ఇవ్వటం మానేయండి కాని మీకు వెల్‌కమ్ బిహేవియర్ ఉండాలి. మీరు కాఫీ ఇవ్వలేకపోయినా రండి, కూర్చోండి అని గౌరవంగా మాట్లాడాలి.

మీ మాటలో కాని, చేతలోకాని హింస పనికిరాదు. మీరు చెప్పేది పోజిటివ్‌గా చెప్పాలి గాని, నెగిటివ్‌గా చెప్పకూడదు. మీకు కొంత ఓర్పు ఉండాలి. మీ శ్వాస ఆగిపోయేలోపులో నాలుగు మంచిమాటలు చెప్ప అమ్మా అని శారదామాత చనిపోయే టైములో శారదానంద ఆమెను అడిగితే ఆమె ఒకే మాటను సహనం, సహనం, సహనం, సహనం అని నాలుగుసార్లు చెప్పింది. సహనం లేకుండా హృదయం యొక్క లోతులు పెరగవు. సహనం లేకపోతే భగవంతుడు తన హృదయాన్ని మీకు ఇవ్వడు. శారదామాత ఏమని చెప్పింది అంటే నీకు నిజంగా సహనం అనేది ఉంటే నీపట్ల ఇతరుల ప్రవర్తన ఎలా ఉన్నా నీ మనస్సులో వికారం పుట్టదు అని చెప్పింది. శరీరానికి వంకరలు ఉన్నా మనస్సులో వంకరలు పనికిరావు. నీ మనస్సు యూనిఫారమ్‌గా ఉండాలి, నిర్మలంగా ఉండాలి. మనం ఇతరులతో పోల్చుకోకూడదు. మనం మనలాగే ఉండాలి. బయట ధనవంతులు ఉంటారు, పేదవారు ఉంటారు. ఎవరో అలాగ ఉన్నారని మనలను కూడా అలాగ ఉండమంటే మనం అలాగ ఉండగలమా? అందరిలాగ మనం ఎక్కడ ఉండగలము. ఒకవేళ మీ మనస్సులో వంకరలు ఉంటే వాటిని తొలగించుకోండి. అది కూడా సాధనే. వైరాగ్యం వలన, అభ్యాసం వలన అన్నీ సాధ్యమే అని పరమాత్మ చెప్పాడు. వైరాగ్యం వలన మనస్సు బాహ్యముఖానికి వెళ్ళదు. అభ్యాసం వలన అది అంతర్ముఖమవుతుంది. అంతర్ముఖమైన వాడికి మాత్రమే అమృతానుభవం కలుగుతుంది. ఆచార్యుడిని గౌరవించండి. ఆచార్యుడు వేరు, గురువు వేరు. గురువుకు పెద్ద పాండిత్యం అక్కరలేదు, తన అనుభవాన్ని తీసి చెపుతాడు. ఆచార్యుడు అంటే వాడికి అధ్యయనం ఉండాలి. ఏదైతే అధ్యయనం చేస్తున్నాడో దాని తాలుక అనుభవం ఉండాలి. ఆ అనుభవాన్ని ఇతరులకు అర్థమయ్యేలాగ చెప్పగలగాలి. విద్య నేర్చుకొనే





వాడికి తినటానికి తిండిలేకపోతే తిండి కూడా పెట్టాలి. వాడు ఆచార్యుడు. ఈ మధ్య ఒక ఆచార్యుడితో ఆయన స్నేహితుడు ఏమన్నాడు అంటే ఎవరైనా డబ్బు ఇస్తే మీరు తీసుకొంటున్నారు, ఆ డబ్బు ఏమి చేసుకొంటారు? అని అడిగాడు. ఆచార్యుడు ఏమన్నాడు అంటే నీకు ఇద్దరు పిల్లలు. నీ భార్య, ఆ ఇద్దరు పిల్లలే నీకు ప్రపంచం. ఆ ఇద్దరు పిల్లలకోసం వందల ఎకరాలు పోగేసుకొంటున్నావు, అంతా నొల్లేసుకొంటున్నావు. నాకు వేలాదిమంది పిల్లలు ఉన్నారు. వారికోసం నన్నేమి చేయమంటావు. నీలాగ వాళ్ళకు నేనేమి ఇవ్వలేకపోయినా కనీసం అన్నం అయినా పెట్టాలి కదా! ఇద్దరి పిల్లలకోసం నువ్వు పోగొట్టేసుకొంటున్నావు. నీకు డబ్బు ఎందుకు అని నన్ను అడుగుతున్నావు? ఐ హేవ్ సోమెనీ చిల్డ్రన్, హౌ టు ఫీడ్ మ్. ఆచార్యుడిపట్ల మీకు గౌరవం ఉంటే ప్రతిఫలంగా ఆయన దయ మీకు కలుగుతుంది. మీరు పుస్తకాలు చదివిన దానికంటే ఆచార్యుడి అనుగ్రహం వల్లే మీకు ఎక్కువ వస్తుంది.

శరీరం శుచిగా ఉండాలి, మనస్సు శుచిగా ఉండాలి. బుద్ధుడు ఒక పూటే అన్నం తింటాడు, రెండు పూటల స్నానం చేస్తాడు. తెల్లటి బట్టలు కట్టుకొంటాడు మనస్సు ఎంత శు చిగాఉండాలో శరీరం కూడా అంత శుచిగా ఉండాలి అని. బాహ్యశుచి, లోపలశుచి రెండూ కూడా ముఖ్యం. బుద్ధుడు అంతటి సభ్యతగల మనిషి, అంత నాగరికత గల మనిషి, మాటలో అంత నేర్పుగల మనిషి, యితరులను ఎవరినీ నొప్పించకుండా మాట్లాడగల మనిషి ఈ సృష్టిలో ఆయన ఒకడు మాత్రమే. ఆయనకు సభ్యతే ముఖ్యం. సభ్యత తప్పించి యితరులను ఆకర్షించటానికి ఒక్క పని కూడా ఆయన ఎప్పుడూ చేయలేదు. ఒకసారి బుద్ధుడు వెళ్ళే దారిలో ఆ రోడ్డుమీద అంగుళీమాళుడు మకాం వేసాడు. వాడు మనుషుల్ని చూస్తే చంపేస్తాడు. బుద్ధుడు తలవంచుకొని ఆ దారిలో వెళుతున్నాడు. “ఇక్కడ అంగుళీమాళుడు ఉండగా అలా వెళ్ళిపోతావు ఏమిటి? ఆగు, ఆగు” అన్నాడు. బుద్ధుడు ప్రశాంతంగా వెనక్కి తిరిగి చూసి “అంగుళీమాళా నేనెప్పుడో ఆగిపోయాను. నా మనస్సు ఎప్పుడో ఆగిపోయింది. ఇక్కడ ఉన్నది మృతమనస్సు. నన్ను ఆగమంటావు ఏమిటి? ఆగవలసినవాడను నేను కాదు. ఆగవలసినవాడవు నువ్వు. ఇప్పుడు నన్ను చంపటానికి వస్తున్నావు. నువ్వు ఆగాలి కాని నేను ఎప్పుడో ఆగిపోయాను అంగుళీమాళా!” అంటాడు బుద్ధుడు. కత్తి పుచ్చుకొన్నాడు,

# నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలతో...

With malice to none, Charity even unasked, and help to all creatures in thought, word and deeds, is the pious nature of good men, always.

**- Mahabharatha**



**సద్గురు శ్రీనాన్నగారితో**

**శ్రీ వి.ఎస్. మణిగారు, శ్రీమతి ఎస్. రమణిగారు**

## 'నేను' అనేది నరకం - 'నేను' లేని స్థితే ఆనందం"

యదార్థంగా మనం నరంకంలో లేము. 'నేను' అనే అహంకారమే నరకము. అది మనలను దుర్బలస్థితికి తీసుకొనే రూపాలను మన అహంకారం మన చుట్టూ సృష్టిస్తుంది. ఈ 'నేనే' ప్రతీ విషయాన్ని సృష్టించి తనకు అనుకూలంగా లేదని గాయం చేసుకొటుంది. ఆ నరకం గాయం అంటే ఏమిటో ముందు తెలియకపోతే అందుండి బయటపడలేము. దాన్ని పూర్ణంగా గురుకరుణతో అర్థం చేసుకొని అంగీకరిస్తే సుఖపడతాము. శరీరం 'నేను' కాను మనస్సు నేను కాను అని అనుకుంటూపోతే అర్థం చేసుకోలేము. 'నేను ఎవడను' అనే లోతైన అవగాహన కావాలి. గాఢనిద్రలో అది లేదు మనం కోపంగా ఉండాలని, నిర్ణయించుకొంటే తప్ప వేరే ఎవ్వరూ మనలను కోపంలోకి దింపలేరు. ఈ నేను మనలను దైన్యంలోకి గురిచేస్తూంటే దానికి మనం సహకరిస్తే తప్ప ఎవ్వరూ మనలను దైన్యానికి గురిచెయ్యలేరు. గాంధీజీ "ప్రపంచంలో నన్ను ఎవ్వరూ బాధించలేకపోయారు" అన్నారు. ఆ 'నేను'ను జయించారు కాబట్టి అంతా ఈశ్వర ప్రణాళిక ప్రకారం జరుగుతోంది అనే స్ఫురణ వస్తే దైన్యం దరిదాపుల్లోకి రాదు. అహంకారం వదిలితే అకస్మాత్తుగా దైన్యం మటుమాయమైపోతుంది. పోరాటం ఉండదు. శ్రీ నాన్నగారు "నేను అనే మీ సంకల్పాన్ని ఇప్పుడే, ఇక్కడే వదిలేయండి. ఎంతశాంతి ఉంటుందో మీకే తెలుస్తుంది" అంటారు. ఈ నగ్నసత్యాన్ని విశ్వసించి ఆచరిస్తే మనం ఒక్కటైపోతాము. పోరాటాలు, ఆరాటాలు అంతమైనప్పడు అహంకారగతమైన నేను ఉండదు. కృత్రిమమైన నేను దైవాన్ని ఎప్పుడూ ఏదో ఒకటి అడగమని కోరుకుంటుంది. పని జరగకపోతే ఆశాభంగంమై ఆక్షేపిస్తుంది. ఎందుకు అంటే అది ప్రతీదానికి ఎదురుచూస్తూ బ్రతుకుతుంది. సాధారణ మానవుడు ఎప్పుడూ ఎన్నడూ కోరుకోనంత ఎక్కువగా కోరుకుంటాడు అదే నరకహేతువు. అవసరాలు కల్పించుకోవటంలో తప్పలేదు. గతం గతించింది. భవిష్యత్తు ఇంకా పుట్టలేదు రెండింటికీ ఉనికి లేదు. ఉన్నది వర్తమానమే దాన్ని సార్థకంచేసుకోవాలంటే గత అనుభవాల దొంతరలను తగలబెట్టాలి లేకపోతే గతాన్ని తలచుకొని మళ్ళీమళ్ళీ నెమరువేసుకొనే అవకాశం తప్పనిసరిగా ఉంటుంది. దాన్నే మనం జ్ఞాపకశక్తి, సంస్మరణం అంటాము. అది ఒక 'నెట్' అంటే బాగుంటుంది. దానివల్లనే నీచమైన బాధాకరమైన క్షణాలు మనం తెప్పించుకొంటాము. వర్తమానంలో అన్నికోణాల్లోంచి గురువైభవంలో దివ్య ఆనంద క్షణాలను, పవిత్రభావాలను, శ్రమతో ఎఱుకతో కష్టపడి పోగుచేసుకోవాలి. అజాగ్రత్తతో ఉంటే నేను మనలను దుఃఖంలో ఉంచటానికి ఏదో ఒకటి వెతుక్కుంటూ ఉంటుంది. జ్ఞాపకాలనే ఇంధనసరఫరాల మార్గాలను లన్నిటినీ ఎఱుకతో ఆపితేమనస్సు అనే 'నేను' నశిస్తుంది. ఆ యంత్రం మూలబడుతుంది. మదించిన ఏనుగు వంటి మనస్సుకు గురుకృప అంకుశం. అదిలేకపోతే మనలను అది సుఖంగా ఉండనివ్వదు. గురుప్రార్థన ద్వారా, విశ్వాసభరితంగా ఆయన్ని నిదానంగా, అలసట లేకుండా నిత్యమూ స్మరిస్తూ కాలాన్ని గడిపితే, ఆ కృషే కృపగా మారి మనం 'నేను'నుండి విడుదలై ఆనందమయం అవుతాము.

**- సాగిరాజు రామకృష్ణంరాజు, అర్థవరం**

**Vol : 19 Issue : 05**
**05-01-2014**